కాంగ్రెస్, బీజేపీలను ఓడించాలి

- ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ నేతలు
- క్యామ మల్లేశ్‌కు మద్దతుగా ప్రచార జోరు
- అభివృద్ధి కోసం కారు గుర్తుకు ఓటు వేయాలని పిలుపు

రాష్ట్ర అభివృద్ధి కోసం బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని, కాంగ్రెస్, బీజేపీలను చిత్తుగా ఓడించాలని బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం భువనగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌కు మద్దతుగా నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గుర్తు చేశారు. ఢిల్లీలో తెలంగాణ వాణి వినిపించాలంటే బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని వివరించారు.

అబ్దుల్లాపూర్‌మెట్ : బాటసింగారంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేస్తున్న క్యామ అరోని

అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యం

ఇబ్రహీంపట్నంరూరల్ : అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని మంగల్‌పల్లి సహకార సంఘం చైర్మన్ మంచి రెడ్డి మహేందర్‌రెడ్డి అన్నారు. భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌కు మద్దతుగా గురువారం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అభివృద్ధిలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తుర్కయంజాల్ : భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జిల్లా రైతు బంధు సమితి మాజీ చైర్మన్ వంగేటి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం రాత్రి మున్సిపాలిటి పరిధి తొర్రూర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి కూతురు క్యామ అరోనీతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ ప్రభువర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ యాదయ్య, నాయకులు బాలకృష్ణ, భాష, వెంకటేశ్, నాగరాజు, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ్‌నగర్ కాలనీలో..

భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌కు మద్దతుగా గురువారం తుర్కయంజాల్ మున్సిపాలిటి బీఆర్ఎస్ శ్రేణులు శ్రీరామ్‌నగర్ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెవుల దశరథ, తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం మాజీ డైరెక్టర్ మేతరి అశోక్, నాయకులు దాస్‌గౌడ్, వస్పరి బాబయ్య, చెవుల నరేందర్, కొత్తకుర్మ శ్రీశైలం, దయానంద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటేయండి

పెద్దఅంబర్‌పేట : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌కు మద్దతుగా మున్సిపాలిటీతోపాటు అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని తారామతిపేట, గౌరెల్లి, కుత్బుల్లాపూర్ గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నల్లోల్ల పాండు కోరారు. గురువారం బాటసింగారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లెక్కల విఠల్‌రెడ్డి ఆధ్వర్యంలో జడ్పీ కోఆప్షన్ మెంబర్ అక్బర్‌అలీఖాన్, మాజీ సర్పంచ్ తుడుం మల్లేశ్‌తో కలిసి గౌరెల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు యాదగిరి, వేముల వెంకటేశ్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. తారామతిపేట గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ గోశిక నర్సింహ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తట్టిఅన్నారంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దేవిడి విజయ్‌భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. పలు కాలనీల్లో బీఆర్ఎస్ మున్సిపాలిటీ మాజీ అధ్యక్షుడు అనంతుల వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు.

యాచారం : లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలను చిత్తు చిత్తుగా ఓడించి బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పాచ్చ భాష అన్నారు. మండలంలోని మేడిపల్లి గ్రామంలో గురువారం ముమ్మరంగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. నమూనా ఈవీఎంలను ప్రదర్శిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గానికి చెందిన బడుగుబలహీన వర్గాల నాయకుడు భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను భారీ మెజారిటితో గెలిపించాలని ఆయన కోరారు. బీజేపీకి ఓటేస్తే దేశం నాశనమవుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మొరుగు శివలీల, పీఏసీఎస్ డైరెక్టర్ మక్కపల్లి స్వరూప, బీఆర్ఎస్ నాయకులు మొరుగు రమేశ్, ఆడాల గణేశ్, దోస మహేశ్, ఆడాల వరలక్ష్మి, ముచ్చర్ల సురేశ్, దెంది సురేందర్‌రెడ్డి, ఉడుతల ప్రవీణ్, మక్కపల్లి మధు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం..

మంచాల : పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశ్ గెలుపు కోసం మంచాల మండలం నోముల, ఆరుట్ల, మంచాల తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు చీరాల రమేశ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు కారు గుర్తుకు ఓటు వేయాలంటూ ప్రచారం చేశారు. ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు చక్రపాని, వీరేశం, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

తుర్కయంజాల్: శ్రీరామ్‌నగర్ కాలనీలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఇబ్రహీంపట్నం రూరల్ : ఎలిమినేడులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న చైర్మన్ మహేందర్‌రెడ్డి తదితరులు

యాచారం మండలం మేడిపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు భాష, తదితరులు

మంచాల : నోములలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపిస్తాం

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల రూరల్, మే 9 : చేవెళ్ల బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను అధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపుతామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. గురువారం చేవెళ్ల మండల పరిధి ఇబ్రహీంపల్లి గ్రామ రెవెన్యూలోని బర్కల రాంరెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. తాను పరోక్షంగా బీజేపీకి మద్దతు తెలుపుతున్నానని వస్తున్న వార్తల్లో ఏమాత్రం నిజం లేదని, తాను బీఆర్ఎస్ వెంటే ఉండి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపునకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం చేవెళ్ల కాంగ్రెస్, బీజేపీ ఎంపీ అభ్యర్థులు గతంలో సీఎం కేసీఆర్ అభ్యర్థిత్వంలోనే పని చేశారని అన్నారు. కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించి చేవెళ్ల అభివృద్ధికి బాటలు వేయాలని ప్రజలను కోరారు. ప్రచారంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్, మాజీ ఎంపీపీ బాల్‌రాజ్, బీఆర్ఎస్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు ఎదిరె రాములు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

షాబాద్: బొబ్బిలిగామలో ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి

చేవెళ్ల రూరల్, మే 9 : చేవెళ్ల మండలంలోని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. చేవెళ్ల బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను అత్యధిక మెజార్టీలో గెలిపించాని కోరుతూ.. గెలుపే లక్ష్యంగా ప్రచారం చేస్తున్నారు. గురువారం మండల పరిధి పల్గుట్ట, కందవాడ, నారాయణ్‌దాస్‌గూడ, లొద్ది, ఆలూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, వారి పరిపాలన లోపాలు ప్రజలకు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెద్లోళ్ల ప్రభాకర్, బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు వంగ శ్రీధర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు ఎదిరె రాములు, మాజీ ఎంపీపీ బాల్‌రాజ్, కురుమ సంఘం మండల అధ్యక్షుడు కసిరె వెంకటేశ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్ పర్సన్ శివనీలచింటూ, నాయకులు నర్సింహులు, గిరిధర్‌రెడ్డి, భాస్కర్, మహేశ్, అబ్దుల్ ఘని, శేఖర్, శేరి రాజు, దండు సత్యం, అనంతయ్య, శంకర్ పాల్గొన్నారు.

కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు ఖాయం

షాబాద్ : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయయని షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి అన్నారు. కొమరబండ, బొబ్బిలిగామ, ఎర్రోనిగూడ గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేయాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింగ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు సుధాకర్‌రెడ్డి, చంద్రశేఖర్, దేవేందర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ప్రతాప్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రమేశ్‌యాదవ్, నానిగౌడ్, వెంకట్‌రెడ్డి, నర్సింహారెడ్డి, గోపాల్, యాదయ్య పాల్గొన్నారు.

మొయినాబాద్ : బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన బస్ యాత్రకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తున్నదని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి అనంతరెడ్డి అన్నారు. చేవెళ్ల పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా బాకారం, వెంకటాపూర్, కేతిరెడ్డిపల్లి, మొయినాబాద్, పెద్దమంగళారం మేడిపల్లి, చిలుకూరు, ఎన్కేపల్లి, అజీజ్‌నగర్, కనకమామిడి, తోలుకట్టా, అమ్డాపూర్, సురంగల్ గ్రామాల్లో బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు సుధాకర్‌యాదవ్, శ్రీహరియాదవ్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు జయవంత్, ప్రధానకార్యదర్శి నర్సింహగౌడ్, నాయకులు తిరుపతిరెడ్డి, వడ్డె రాజు, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్లరూరల్: ఆలూర్ గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మండల ప్రధాన కార్యదర్శిగా నరేందర్‌రెడ్డి

చేవెళ్ల రూరల్, మే 9 : బీఆర్ఎస్ చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శిగా అల్లవాడ గ్రామానికి చెందిన సామ నరేందర్‌రెడ్డి నియమితులయయ్యారు. గురువారం సామ నరేందర్‌రెడ్డికి ఎమ్మెల్యే కాలె యాదయ్య నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాల సలహామండలి చైర్మన్ పులుమామిడి నారాయణ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్, రాష్ట్ర గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి ప్రశాంత్‌గౌడ్, బీఆర్ఎస్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు రాములు, మాజీ ఎంపీపీ బాల్‌రాజ్, కురుమ సంఘం మండల అధ్యక్షుడు వెంకటేశ్, నాయకులు సత్యం పాల్గొన్నారు.

ఎన్నికల ఏర్పాట్ల పరిశీలన

చేవెళ్లరూరల్, మే 9 : పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో ఎన్నికల పరిశీలకులు, అధికారులు ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. గురువారం దామరగిద్ద, ఆలూర్ ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నికల ఏర్పాట్లను ఏసీపీ కిషన్ నాయక్, ఆర్డీవో సాయిరాం, తహసీల్దార్ కృష్ణయ్య, సీఐ లక్ష్మారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికలు ప్రశాంత వాతావణంలో నిర్వహించేలా సిబ్బంది కృషి చేయాలని వారికి పలు సలహాలు, సూచనలు చేశారు.

తుర్కయంజాల్ : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఓటర్లు ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపాలిటీ శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధి ఇంజాపూర్ ప్రభుత్వ పాఠశాల పోలింగ్ కేంద్రంలో పారిశుద్ధ్య పనులను మున్సిపాలిటీ అధికారులు పరిశీలించారు. కార్యక్రమంలో అధికారులు హరీశ్, శ్రీనివాస్, శివలింగం పాల్గొన్నారు.

ఆదిబట్ల: పార్లమెంట్ ఎన్నికల్లో ఓటేసేందుకు వచ్చేవారికి అన్ని వసతులు కల్పించాలని కమిషనర్ బాలకృష్ణ అన్నారు. ఆదిబట్ల, కొంగరకలాన్, పటేల్‌గూడ, బొంగళూరులోని 16 పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాలకు వచ్చే ఓటర్లకు నీటి సౌకర్యం, మూత్రశాలల వసతి, నీడ సౌకర్యం కల్పించాలని సూచించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

అబ్దుల్లాపూర్‌మెట్, మే 9 : బాటసింగారం రైతు సేవా సహకార సంఘంలో సభ్యుడైన రైతు గడ్డం వీరస్వామి మరణించాడు. ఆయన కుమారుడు గడ్డం శ్రీశైలానికి మండల కేంద్రంలోని సంఘం ప్రధాన కార్యాలయంలో గురువారం చైర్మన్ చేగూరి భరత్‌కుమార్ యాదవ్ రూ.25వేల చెక్కును అందజేశారు. ఆయన వెంట డైరెక్టర్ చిన్నయాదిరెడ్డి, మేనేజర్ ఐలేశ్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

నేడు ప్రజావేదిక

యాచారం, మే9: జాతీయ ఉపాధిహామీ పథకం 15వ సామాజిక తనిఖీల్లో భాగంగా మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ప్రజావేదిక కార్యక్రమాన్ని ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నరేందర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సామాజిక తనిఖీల్లో భాగంగా నిర్వహించిన గ్రామ సభల్లో సేకరించిన అంశాలపై ప్రజావేదికలో చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమానికి ఈజీఎస్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ఉపాధి కూలీలు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నేడు డయల్ యువర్ డీఎం

షాద్‌నగర్‌టౌన్, మే 9: షాద్‌నగర్ ఆర్టీసీ డిపోలో శుక్రవారం ఉదయం 11 నుంచి 12గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డీఎం ఉష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టీసీ ద్వారా ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా మెరుగైన సేవలు అందించడం కోసం ప్రతి నెలా ఈ డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఆర్టీసీ ప్రయాణికులకు ఆర్టీసీ ద్వారా ఎలాంటి సమస్యలు ఉన్నా డయల్ యువర్ డీఎం సెల్ నంబర్ 995922 6287కు ఫిర్యాదు చేయాలన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

పెద్దఅంబర్‌పేట, మే 9: గాయాలతో చికిత్సపొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. కొత్తగూడ పండ్ల మార్కెట్‌లో 35 నుంచి 40 ఏండ్ల వయసున్న గుర్తుతెలియని వ్యక్తికి గాయాలు కావడంతో గుర్తించిన స్థానికులు పోలీసుల సహాయంతో 108లో ఉస్మానియాకు తరలించారు. చికిత్స పొందుతూ అతడు మృతిచెందాడు. మృతుడు ఆకుపచ్చ, మెరూన్ రంగు చెక్స్ చొక్కా, ఆకుపచ్చ రంగు ప్యాంట్ ధరించి ఉన్నాడు. ట్రక్‌పార్కు సూపర్‌వైజర్ గుర్రం సంజీవరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై సునీల్ తెలిపారు. వివరాల కోసం 8712662650 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

పోలీసులకు సత్కారం

కడ్తాల్, మే 9: మక్తమాదారం గ్రామ సమీపంలో జరిగిన హత్య కేసును ఛేదించిన కడ్తాల్ పోలీసులను డీసీపీ నారాయణరెడ్డి, షాద్‌నగర్ ఏసీపీ రంగస్వామి అభినందించారు. 29న కడ్తాల్ మండలంలోని మక్తమాదారంలో గుర్తు తెలియని దుండగులు వ్యక్తిని హత్య చేయగా, కేసు నమోదు చేసిన సీఐ శివప్రసాద్ పోలీస్ సిబ్బందితో కలిసి దర్యాప్తు చేపట్టి నేరస్తులను పట్టుకొని జైలుకు పంపారు. దీంతో సీఐ శివప్రసాద్, ఎస్ఐ వరప్రసాద్, పోలీస్ సిబ్బందికి, షాద్‌నగర్ ఏసీపీ రంగస్వామితో కలిసి డీసీపీ అవార్డులతో సత్కరించి ప్రశంసించారు

మన్నె శ్రీనివాస్‌రెడ్డి గెలుపు తథ్యం

- నియోజకవర్గంలో జోరుగా ప్రచారం
- విశేష స్పందన

నందిగామలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్

నందిగామ, మే 9 : మండలంలోని పృథ్వీ కాలనీలో గురువారం జడ్పీ వైస్ చైర్మన్ గణేశ్ బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాంరెడ్డి, నాయకులు విక్రంశర్మ, ఆంజనేయులు, బాల్‌రాజ్, వెంకట్‌రెడ్డి, గిరిస్వామి, సురేశ్, పెంటయ్య, బాల్‌రెడ్డి, నర్సింహ, శేఖర్, ప్రభు, మల్లేశ్ సంపత్, వంశీ, రవి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా..

షాద్‌నగర్‌టౌన్ : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ప్రచారాలను ముమ్మరం చేశాయి. షాద్‌నగర్ మున్సిపాలిటీలోని 27వ వార్డుతో పాటు పలు వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు గురువారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ పాలనలో అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందన్నారు. మోసపూరిత మాటలతో మభ్య పెడుతున్న కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. కారుగుర్తుకు ఓటు వేసి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జూపల్లి శంకర్, మొగులయ్య, హరికృష్ణ, రాఘవేందర్, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

జాతీయ పార్టీలతో తెలంగాణకు అన్యాయం

కొత్తూరు, మే 9: జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలతో తెలంగాణకు అన్యాయం జరిగిందని బీఆర్ఎస్ నాయకుడు దేవేందర్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్ అన్నారు. మున్సిపాలిటీలోని స్టేషన్ తిమ్మాపూర్‌లో మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. గూడూరులో మాజీ సర్పంచ్ బ్యాగరి సత్తయ్య ఆధ్వర్యంలో ప్రచారం చేయగా, పెంజర్లలో బీఆర్ఎస్ నేత దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారంలో ఓటర్లను అభ్యర్థించారు. కొడిచెర్లలలో బీఆర్ఎస్ నాయకుడు జంగయ్యయాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీనివాసులు, సోమ్లానాయక్, నాయకులు గోపాల్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, సదానందం, భీమయ్య, శేఖర్, జైపాల్, భీమయ్య, రాములుగౌడ్, బాల్‌రాజ్, రాజ్యలక్ష్మి, జైపాల్, శివకుమార్, దామోదర్‌రెడ్డి, లక్ష్మణ్‌నాయక్, భీమయ్య, రాఘవేందర్‌యాదవ్, రాములుగౌడ్, శ్రీవణ్, లక్ష్మయ్య, విష్ణుమూర్తి, మోహన్‌నాయక్, చెన్నారెడ్డి, మైపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

షాద్‌నగర్‌టౌన్: 27వ వార్డులో ఓటు వేయాలని ఓటర్లను కోరుతున్న బీఆర్ఎస్ నాయకులు

కొత్తూరు: పెంజర్లలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

షాబాద్ : సోలీపేట్ గ్రామంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్న సీఐ కాంతారెడ్డి, ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి తదితరులు

పోలీసుల ఫ్లాగ్ మార్చ్

షాబాద్, మే 9: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా గురువారం మండల పరిధిలోని సోలీపేట్, మద్దూరు, హైతాబాద్ గ్రామాల్లో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో షాబాద్ సీఐ కాంతారెడ్డి, ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి, గుజరాత్ స్టేట్ ఆర్మీ పోలీస్ సిబ్బంది, షాబాద్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల కవాతు

ఆమనగల్లు, మే 9 : లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలో జాతీయ రహదారి గుండా పోలీస్ కవాతు నిర్వహించినట్లు సీఐ ప్రమోద్‌కుమార్, ఎస్ఐ బలరాంనాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడైనా సమస్యాత్మక ఘటనలు చోటు చేసుకుంటే సమాచారం అందించాలని సూచించారు.

మోసపూరిత హామీలను నమ్మొద్దు

కడ్తాల్ : దేవుని పడకల్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శంకర్, నాయకులు

కడ్తాల్, మే 9: కాంగ్రెస్ నాయకుల మోసపూరిత హామీలను మరోసారి నమ్మి మోసపోవద్దని జడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీటీసీ దశరథ్‌నాయక్ గురువారం మండల పరిధిలోని కాస్గుబావితండాలో ఇంటింటి ప్రచారం చేశారు. ప్రచారంలో మాజీ ఉప సర్పంచ్ శారద, నాయకులు పాండూనాయక్, శ్రీను, భీమన్, పాండు, కిషన్, శ్రీకాంత్, మోతీలాల్, రాజేశ్, వినోద్, వంశీ, రాజా, రవి తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్, (తలకొండపల్లి) : బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని తలకొండపల్లి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శంకర్ అన్నారు. దేవుని పడకల్, పెద్దూర్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి, ఉపాధి హామీ కూలీలను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్‌నాయక్, నాయకులు మల్లేశ్, లింగయ్య, నర్సింహ, స్వామి, జంగయ్య, మహేశ్, శంకర్, లక్ష్మయ్య, గణేశ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

ఆమనగల్లు : మండలంలోని 13 గ్రామపంచాయతీలతో పాటు ఆమనగల్లు మున్సిపాలిటీలోని 15 వార్డుల్లో బీఆర్ఎస్ శ్రేణులు కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటా ప్రచారం చేశారు. ప్రచారానికి విశేష స్పందన లభించింది. ప్రచారంలో బీఆర్ఎస్ మండల కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎంపీటీసీ దోనాదుల కుమార్, కౌన్సిలర్లు రాధమ్మ, సిం